సూర్య
దినపత్రిక
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
17వ వసంతంలోకి
ఆదివారం 17 డిసెంబరు 2023 పేజీలు 8

# రేషన్ షాపులలో ప్లాస్టిక్ బియ్యం కలకలం



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఒకసారిగా అలంపూర్‌లో ఉన్న రేషన్ షాపులలో ప్లాస్టిక్ బియ్యం రావడంతో ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ప్లాస్టిక్ బియ్యం సరఫరా చేయడంతో అల్లంపూర్ గోదాం నుంచి రేషన్ షాపులకు నేరుగా ప్లాస్టిక్ బియ్యాని పంపిణీ చేయడంతో రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని తీసుకునే లబ్ధిదారులు ప్లాస్టిక్ బియ్యం వస్తున్నట్టంతో వాటిపై లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్లాస్టిక్ బియ్యం ద్వారా అన్నం వండుకోలేని లబ్ధిదారులు చాలా నిరాశకు గురవుతున్నారు. జిల్లా నుండి వచ్చిన ప్లాస్టిక్ బియ్యం అల్లంపూర్ సివిల్ సప్లై గోదాం నుంచి నేరుగా ప్లాస్టిక్ బియ్యాని పంపించడంతో ఈ సమాచారం బియ్యం గోదాం అధికారులకు తెలిసిన పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు దండిగా ఉన్నాయి. ప్లాస్టిక్ బియ్యం పలు సోషల్ మీడియాలో పలు లబ్ధిదారులు గ్రూపులలో పెట్టడంతో హల్ చల్లుగా గ్రూపులలో తావిస్తుంది. సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి రేషన్ షాపులకు వస్తున్నా ప్లాస్టిక్ బియ్యాని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# గుణాత్మక విద్య కావాలి

- లాల్ కోటలో టెన్త్ విద్యార్థులకు సందేశం
- జిల్లా కలెక్టర్ రవినాయక్



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** ఫలితాలు ముఖ్యం కాదని విద్యార్థులకు గుణాత్మక విద్య అందాలన్నదే తన అభిమతమని జిల్లా కలెక్టర్ రవినాయక్ అన్నారు. శనివారం చిన్నచింతకుంట మండలంలోని లాల్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసి పదవతరగతి విద్యార్థుల అవగాహనా సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో చదివిన అంశాలే భవిష్యత్తులో ఉపపయోగపడతాయన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. చదువుకు పేదరికం అడ్డు కానే కాదని తాను కూడా మారుమూల తండాలో పుట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకుని అవరోధాలను అధిగమించి ఉన్నత స్థానానికి ఎదిగానని కలెక్టర్ అన్నారు. పరీక్షల్లో ఎవరో సహాయం. చేస్తారనే భ్రమనుండి విద్యార్థులు భయట పడి కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు.పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా పరిక్షలను పకర్బంధిగా నిర్వహించెందుకు తాను అధికారులను ఆవేశిస్తానని కలెక్టర్ అన్నారు. పదవతరగతి ప్రత్యేక మిగతా 2లో

# కేంద్ర ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు అందజేయడమే
# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం



- కేంద్రమంత్రి మహేంద్ర నాథ్ పాండే
- పెద్దయ్యపల్లి గ్రామంలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించిన కేంద్రమంత్రి

**బాలానగర్ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను నిరుపేదలకు చేరవేయడమే కేంద్ర ప్రభుత్వ యొక్క ముఖ్య లక్ష్యమని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే తెలిపారు. వికాసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శనివారం బాలా నగర్ మండల పరిధిలోని పెద్దయ్య పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వికాసిత్ భారత్ సంకల్పయాత్రను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న నిరుపేద లకు పీఎం జన్ ధన్ యోజన, పీఎం సురక్ష భీమా యోజ న, పీఎం జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం స్వానిది



యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, పిఎం ముద్రా యోజన, సుకన్య సమృద్ధి యోజన, పీఎం కిసాన్, ఆహార భద్రత, మరెన్నో పథకాలతో నిరుపేదలకు ఎన్నో ఉపయోగాలు కలుగుతున్నాయని ఆయన తెలిపారు వికాసిత్ సంకల్పయాత్ర జనవరి 26వ తేది వరకు కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కారణంగా వికాసిత్ యాత్ర వాయిదా పడిందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ మిగతా 2లో

# తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల ప్రగతిని కలెక్టర్లు సమీక్షించాలి

- రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ
- ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్య ప్రమాణాలు పెంచేలా పర్యవేక్షణాలు చేస్తాం
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలో తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య, కార్యక్రమాలను సమర్థవంతచి అమలు చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాసామర్థ్యాలను మెరుగుపరిచేలా కార్యక్రమాలను విజయవం తంగా కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాదు నుంచి రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన తో కలిసి జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు డిఈవోలతో తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాల లక్ష్యం, అమలుపై ఆమె సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు రూపొందించిన ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాల అమలు పర్యవేక్షణను ఎలా నిర్వహించాలి అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆమె కలెక్టర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఎస్సెస్సీ ఫలితాల్లో జిల్లాను ముందంజలో ఉంచేందుకు, విద్యార్థుల్లో పఠనా సామర్థ్యం పెంపొందించి, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుతో పాటు ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పర్యవేక్షించి విద్య ప్రమాణాల పెంపుకు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయుల బోధన అభ్యసన సామాగ్రిని తరగతి గదిలో అమలు చేసేలా అన్ని పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి మూడోవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల సమావేశాలను విధిగా నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు వివరిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను మరింతగా పెంచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదోతరగతి విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేందుకు గత విద్యాసంవత్సరంలో మౌలిక అభ్యసన, గణిత సామర్థ్యాల సాధన (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని 'తొలిమెట్టు' పేరిట కార్యక్రమం అమలు మిగతా 2లో

# 67వ యస్‌జియఫ్ చదరంగం ఎంపిక



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** 67వ యస్‌జియఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాలలో భాగంగా ఈరోజు 14 మరియు 17 సంవత్సరాల బాలబాలికలకు చెస్ సెలెక్షన్స్ స్టేడియం మైదానంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సెలెక్షన్స్‌లో సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-14 బాలికల విభాగంలో టి.వైష్ణవి, కె.గ్రీష్మిక, కె.నాగేశ్వరి, ఎ. మోక్ష, కె. గీతదుర్గ మరియు బాలుర విభాగంలో టి. హవీష్ రెడ్డి, వి. చెతన్ సాగర్, కె.తేజ, యం.హేమచరన్, కె. కార్తీక్. అదేవిధంగా అండర్-17 బాలికల విభాగంలో యం.పల్లవి, యస్.ఎంజెల్, యస్.వైష్ణవి, యం.నందిని, పి.పూజిత, బాలుర విభాగంలో మూలింటి సాకేత్, జి.జశ్వంత్, కె.కుష్యంత్ కుమార్, యండి.అతిఫ్, కె.శ్రీనిధ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఇట్టి కార్యక్రమంలో డివైయస్ఓ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాకారులను అభినందించారు. మిగతా 2లో

## ఫలితాలు ముఖ్యం కాదు

(మొదటి పేజీ తరువాయి)



తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ఆకలిలో వస్తారని వారికి తన నిధులతో పాటు దాతల సహకారంతో అల్పాహారం ఏర్పాటు చేయిస్తానని కలెక్చర్ ప్రకటించారు. విద్యార్థులు గడపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని జవాబులు రాస్తూ సాధన చేయాలని కలెక్టర్ అన్నారు. పదవ తరగతిలో చదివిన అంశాలే భవిష్యత్ పోటీ పరిక్షలకు దోహద పడతాయని అన్నారు పరిక్షలలోగ ముఖ్యమైన అంశాలను మాత్రమే రాయాలని సూచించారు..జిల్లా విద్యా శాఖ అధికారి రవిందర్ మాట్లాడుతూ విద్యారులు ఇతర విషయాలపై దృష్టి పెట్టకుండా కేవలం సాధించాల్సిన లక్ష్యంపైనే దృష్టిపెట్టాలన్నారు. పదవ తరగతి లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ప్రతి రోజు విద్యార్థులకు చదువుకునేలా పోత్సహిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది జిల్లాను పదవతరగతి ఫలితాల్లో మొదటి స్థానంత నిలపడానికి ప్రయత్నిస్తామని డీఈవో అన్నారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లాల్‌కోట గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ మాట్లాడుతు ప్రధానోపాధ్యాయలు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేసి పదవతరగతి ఫలితాల్లో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెస్తామని అన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడానికే పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ లక్ష్మణ్ చేసిన ప్రసంగం విద్యార్థులకు ప్రేరణ కలిగించింది. విద్యార్థులు లక్ష్యాం వైపే దృష్టి పెట్టాలని సూచించారు. ఎంపిడివో శ్రీనివాస రెడ్డి ఎంఈవో లక్ష్మణ్ సింగ్ ఎస్ ఎమ్ సి చైర్మన్ కృష్ణయ్య వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)





పథకాలను పేద ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమపథకాలు అమలవుతున్నాయని ఈ అవకాశాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు రాబోయే రోజుల్లో భారతదేశంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి, గ్రామ సర్పంచ్ ఇప్పనూరి శంకర్, తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, బాలనగర్ మండల బిజెపి అధ్యక్షుడు శ్రీశైలం, పూలమోని నర్సింలు, కోట జనార్ధన్, వివిధ శాఖల జిల్లా అధికారులు మండల అధికారులు వివిధ బ్యాంకుల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 67వ యస్‌జియఫ్ చదరంగం ఎంపిక



ఇట్టి కార్యక్రమంలో యస్‌జిఎఫ్ అర్గనైజర్ సెక్రెటరి కే.రమేష్ బాబు, జిల్లా చెస్ సెక్రటరీ యస్. ఆనంద్ బాబు, అసిస్టెంట్ ఆర్గన సింగ్ సెక్రటరీ వేణు గోపాల్, శ్రీనివాస్, సత్యం, బాలరాజ్, సునీల్, జగన్, విష్ణు, పాల్గొన్నారు.

# లైబ్రరీ పీరియడ్ తప్పనిసరి

- ఆహ్లాదకర వాతావరణంలో బోధన జరగాలి
- ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి
- ప్రణాళిక బద్ధంగా తరగతి బోధన జరగాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**కోస్గి మేజర్ న్యూస్ :** కోస్గి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్, ఎం.ఎన్.ఓ శంకర్ నాయక్ ,జాలీ పోనిక్స్ టీమ్, డిఆర్పి ల ద్వారా ఎఫ్. ఎల్. ఎన్ 2.0 కార్యక్రమం అమలు తీరు ను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం 3 గం. ల నుండి లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష ఆధ్వర్యంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు వాని ప్రగతిని సమీక్షిస్తూ జిల్లా కలెక్టర్ గారు దిగువ అంశాలపై శ్రద్ధ చూపాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ అమలులో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమని, వారు తప్పనిసరిగా రోజూ రెండు పాఠశాలల్లో ఎఫ్ ఎల్ ఎన్ అమలు కై చేపట్టిన పద్ధతుల గురించి సవిస్తరంగా మానిటరింగ్ చేయాలన్నారు.ఆయా వివరాలు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఆప్ లో నమోదు చేయాలన్నారు ఉపాధ్యాయుల కరదీపికల ఆధారంగా బోధనా చేసి వర్క్ బుక్స్ రోజూ కరెక్షన్స్ చేసి, సహాయం అవసరమున్న టీచేర్ సపోర్టు గ్రూప్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు ఇకనుండి ప్రతీ వారం ఒక మండలంలోని అందరూ ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడుతానన్నారుఎఫ్ ఎల్ ఎన్ అమలుకై ఆరు రాజీలేని సూత్రాలను తప్పనిసరిగాఅమలుపరచాలన్నారుఉన్నతి అమలులో కూడా ప్రధానోపాధ్యాయులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఉపాధ్యాయుల డైరీ, ప్రాక్టీస్ కోసం పూర్తి సమయం ఇవ్వడం, లైబ్రరీ వినియోగం జరగాలన్నారు.ఉన్నత పాఠశాలలో నాణ్యతా ప్రమాణాల మూల్యాంకనం కొరకు ఈ వారం నుండే ప్యానెల్ ఇనస్పెక్షన్లు చేయాలని డీఈఓను ఆదేశించారు పదవ తరగతి విద్యార్థులకు, మెరుగైన ఫలితాలు సాధించేందుకు, రోజూ వారీ స్పెషల్ క్లాసులను, ప్రాక్టీసు టెస్టులు బాధ్యతగా పూర్తి సమయం నిర్వయించాలన్నారు.ఫోనిక్స్ అమలులో చాలా పాఠశాలలు మెరుగ్గా ఉన్నప్పటికీ, కొన్ని పాఠశాలల్లో మొక్కుబడిగా నిర్వహించి వదిలేశారన్నారు. ఫోనిక్స్ ద్వారా విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడతారని, అందుకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్లాన్ అనుగుణంగానే నేర్పాలన్నారు. వచ్చే వారంలో రెండ్రోజుల పాటు మరో మారు రిఫ్రెషర్ శిక్షణ ఇస్తామన్నారు ప్రతీ పాఠశాలలో విద్యార్థుల భాష సామర్థ్యాలు మెరుగయ్యేందుకి మాత్రమే లైబ్రరీ పీరియడ్ ఉపయోగపడుతుందని, అందుకు అందరూ



ఉపాధ్యాయులు చొరవ తీసుకుని ప్రతీ విద్యార్థి ధారాళంగా చదివేలా శిక్షణ ఇవ్వాలని, లైబ్రరీ పకడ్బందీగా అమలుపరచాలన్నారు. చాలా పాఠశాలల్లో పుస్తకాలు, వర్క్ బుక్స్ లేకపోవడం పట్ల డీ ఈ ఓ గారు శ్రద్ధ తీసుకొని వారం రోజుల్లో అన్ని పాఠశాలల్లో అందరూ విద్యార్థులకు పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని, అందుకు ప్రత్యేక అధికారిని నియుక్తులను చేయలన్నారు. ఉపాధ్యాయుల సహకారంతోనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని, అందుకు మెంటరింగ్ మానిటరింగ్ తప్పనిసరిగా స్నేహపూర్వక వాతావరణంలో నిర్వజించాలన్నారు.మండల నోడల్ అధికారలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , డీ ఆర్ పీలు తప్పనిసరిగా పాఠశాల సందర్శన చేయాలని వాని వివరాలు ఆప్ లో నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. ఉపాధ్యాయులు తరగతివారీగా విద్యార్థుల ప్రగతిని ఆప్ లో నమోదు చేయాలన్నారు..ఎఫ్.ఎల్.ఎన్ సరిగ్గా అమలు చేస్తూతరగతిగది సామర్థ్యాలను సాధించినందుకు ఉపాధ్యాయులు నాగరాజు, రవీందర్, లక్ష్మీ, అఖిల ఖానమ్, రాధిక, సత్యనారాయణ లను అభినందించారు. ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలు చాలా మంచి లక్ష్యంతో ఏర్పాటు చేయబడ్డాయి. కాబట్టి 6-10 తరగతులకు సంబంధించి ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ కనబరచాలన్నారు.హెల్పేర్ టీచేర నియామకం వల్ల చాలా పాఠశాలల్లో సబ్జెక్టు కొరతను అధిగమించామని డీ ఈ ఓ గారు అన్నారు.ఇకమీదట ప్రతీ పక్షం రోజులకు ఒకసారి విద్యాశాఖ పై సమీక్ష నిర్వహిస్తామన్నారు. సమీక్ష లో డి ఇ ఓ అబ్దుల్ ఘని,. ఏ యంమ్ ఓ విద్యాసాగర్ శ్రీనివాస్, ఎంఇ ఓ శంకర్ నాయక్, హెచ్ ఎం లు మరియు వీరుమల్లేష్, రాజునాయక్, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్,నరేందర్, అపర్ణ, రాఘవేందర్, జానకి రాములు, లక్ష్మణ్,రసీద్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలి



**గద్వాల మేజర్ న్యూస్:** వేజ్ రివిజన్, నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలనే డిమాండ్ తో వనపర్తి లో శనివారం జరిగిన 22వ యాన్యువల్ జనరల్ బాడీ సమావేశానికి గద్వాల బ్రాంచ్ నుండి బ్రాంచ్ సెక్రటరీ బండి రంగారావు, అధ్యక్షులు సూరజ్, ఇతర ఉద్యోగులు కలిసి 14 మంది పాల్గొన్నారు. వనపర్తిలో జరిగిన ఈ మహా సభలో దాదాపు 500 మంది ఉద్యోగస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగే మహాసభలకు సిఐటి వారు సైతం పాల్గొన్నారు.

## తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల ప్రగతిని కలెక్టర్లు సమీక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయగా కొంతవరకు సంతృప్తికరమైన ఫలితాలిచ్చిం దన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లోనూ కనీస అభ్యసన సామర్థ్యాల సాధన కోసం 'అభ్యసన అభివృద్ధి కార్యక్రమం' (లిప్)ను 'ఉన్నతి' పేరిట నిర్వహించే కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు పర్యవేక్షణతో పాటు సమీక్షలు నిర్వహిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈనెల 12వ తేదీ నుండి జనవరి 12వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో కొనసాగే తొలిమెట్టు ఉన్నతి లక్ష్య కార్యక్రమాల అమలు తీరుతినులపై పాఠశాలలను తనిఖీలు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించనున్నట్లు ఆమె తెలిపారు.అన్ని పాఠశాలలో అమలు చేసే పాఠశాల లైబ్రరీలను సమర్థవంతంగా అమలు చేసి నిర్వహించేలా కృషి చేయాలన్నారు. పాఠశాలల పర్యవేక్షణను కలెక్టర్లు డీఈవోలు పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనను చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతి మాసం తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్యం అమలుతోపాటు ఫలితాలపై సమీక్షించాలని ఆమె కోరారు. విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులు ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఈఓ గోవిందరాజులు అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



**మూసాపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని మూసాపేట గురు స్వామి కొంగరి శ్రీనివాసులు నివాసంలో శనివారం సంకల్ప సిద్ధి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని గోపి గురుస్వామి సమక్షంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ముందుగా హరిద్ర గణపతి పూజతో ప్రారంభించి గణపతి కుమార అయ్యప్ప స్వాముల పూజలు నిర్వహించారు అనంతరం అయ్యప్పస్వామి విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు కార్తీక్ చారి ఆర్కెస్ట్రా తో భక్తి గీతాలు ఆలపించారు ప్రత్యేక పూజలు 18 మెట్లపై కర్పూరం వెలిగించి భక్తిని చాటుకున్నారు అనంతరం తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షుడు ఎన్ టి గౌడ్ , స్వాములు కాశీనాథ్, ప్రభాకర్, విశ్వేశ్ ,వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు మహిళా భక్తులు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో పాత పెన్షన్ పై ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం



**ఇటిక్యాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం టిఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఆర్ రమేష్ కుమార్అన్నారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నటు వంటి ఉద్యోగ ఉపాధ్యాయ యొక్క పాతపెన్షన్ అమలుకి ఎన్నో పోరాటాలు చేసినటువంటి ఉపాధ్యాయులకు ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వము అసెంబ్లీలో కొత్త పెన్షన్ విధానం తీసివేసి పాత పెన్షన్ విధానం పై అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి మూడు డిఏలు ప్రకటన పిఆర్ సమ్ములకు ఆరు నెలల లోపు చేస్తామని చెప్పడం హర్షణీయమైనదిప్రభుత్వ ప్రకటన పట్ల టి ఎస్ టి యు నుండి ఎం మల్లికార్జున్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## సమన్వయంతో పనిచేసి మన పిల్లల భవితకు బాట వేద్దాం

**ఉట్కూర్ మేజర్ న్యూస్ ::** ఉట్కూర్ మండలం కేద్రం లోని నిడుగుర్తి పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశం రాష్ట్ర విద్యా శాఖ ఆదేశానుసారం ఈ రోజు, యం,పి,యూ, పి, యస్,నిడుగుర్తి పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశం (పీ,టీ,యం,) నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాలు తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం జరిగింది. దీని పై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి సమిష్టి గా కృషి చేసి ప్రణాళికలు వేసుకుందాం అని, ప్రస్తుతం కొనసాగుతున్న , ఉన్నతి కార్యక్రమ అమలు తీరు గురుంచి అలాగే వర్క్ షిట్ల, యఫ్,ఆర్,యస్ ,ప్రాముఖ్యత, మూల్యాంకనం విధానం గురుంచి సవివరంగా తెలియజేయడం జరిగింది. విద్యార్థుల హాజరు యఫ్, ఆర్, యస్,ద్వారా నమోదు చేయటం జరుగుతుంది అని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా సమయానికి పంపాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ చల్లా పరామర్శ



**మానవపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జల్లాపురం గ్రామానికి చెందిన నాయకులు లక్ష్మన్న సతీమణి రెండు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంత రం ఆమె ఆత్మకి శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అలాగే కుటుంబానికి ఓదార్పు ఇవ్వాలని భగవంతుని కోరారు.

# 30న లోక్అదాలత్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** లోక్ అదాలత్ గత 20 సంవత్సరాల కేసు పరిష్కారించడం జరుగుతుందని ,ఈనెల 30వ తారీఖున అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు నందు లోక్అదాలత్ నిర్వహిస్తున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత తెలిపారు.శనివారం జూనియర్ సివిల్ కోర్ట్ నందు కమలాపురం కవిత ఆధ్వర్యంలో లోక్ అదాలత్ పై న్యాయవాదులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా జడ్జి కుశ, సీనియర్ సివిల్ జడ్జి గంట కవిత, ఏఎస్పి రవి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని, చిన్నచిన్న తగాదాల వల్ల వ్యక్తుల మధ్య ఘర్షణలు నెలకొనరాదని, వాటిని లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించటం వల్ల గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొంటుందని సూచించారు. గత లోకదాలతో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించడం జరిగిందని ఈ లోక్అదాలత్ లో కూడా క్రిమినల్, సివిలు ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేటట్లు కక్షిదారులకు అవగాహన కల్పించి వచ్చే సోమవారం నుండి కేసుల పరిష్కారం ప్రారంభించాలని సూచించారు. 20సంవత్సరాల కేసు పరిష్కారం... గద్వాల పరిధిలోని అనంతపురం గ్రామానికి చెందిన వ్యక్తుల మధ్య పొలంగట్ల దగ్గర నెలకొన్న తగాదాల్లో భాగంగా గత 20 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసును జూనియర్ జడ్జి కమలాపురం కవిత ఆధ్వర్యంలో జిల్లా జడ్జి కుశ, సీనియర్ సివిల్ జడ్జి గంట కవిత కక్షిదారులతో మాట్లాడుతూ ఇరువురు మధ్య గొడవలు ఉండటంవల్ల కక్షిదారులతోపాటు, కుటుంబ సభ్యులకు కూడా మనశ్శాంతి లేకుండా పోతుందని, తగదల్లో రాజీ పడటం వల్ల ఇద్దరు వ్యక్తులు గెలిచినట్లు అవుతుందని, రానున్న తరాలకు కూడా ఆదర్శంగా ఉంటారని కక్షిదారులకు అవగాహన కల్పించి అక్కడికక్కడే కేసు పరిష్కారించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు డి.రాజు, శివశంకర్ గౌడ్, ఏజిపి నరసింహ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, న్యాయవాదులు నారాయణరెడ్డి, తిమ్మారెడ్డి సురేష్ కుమార్, రాజేశ్వరి, మధు, ఆంజనేయులు, మధుసూదన్, వెంకటేష్, గజేంద్ర గౌడ్, లోక్అదాలత్ ఇన్చార్జి సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## గండీడ్,మహమ్మదాబాద్ మండలాలను వికారాబాద్ జిల్లాలో కలపాలని కోరిన ఎమ్మెల్యే



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్, మహమ్మదాబాద్ మండలాలను వికారాబాద్ జిల్లాలో మరియు చార్మినార్ జోన్ లో కలపాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ గండీడ్,మహమ్మదాబాద్ మండలాలను మా ప్రాంతానికి దూరంగా ఉన్న జోగులంబ జోన్ లో వేశారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే చార్మినార్ జోన్లో మరియు వికారాబాద్ జిల్లాలో రెండు మండలాలను కలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. గండీడ్,మహమ్మదాబాద్ మండలాల సమస్యలను అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఎన్నికల కంటే ముందు నిరుద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు మండలాలను వికారాబాద్ జిల్లాలో కలుపుతానని నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న ఉద్యోగ నోటిఫికేషన్ల ముందే వికారాబాద్ జిల్లాలో చార్మినార్ జోన్ లో కలపాలని నిరుద్యోగులు కోరారు.

## పుట్టపల్లిలో పోచమ్మ తల్లి బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం







**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి గ్రామంలో శనివారం పూజ అనంతరం,విగ్రహాలకు పాలలో, నీళ్లలో నివాసం, ధాన్య నివాసం వస్త్ర నివాసం చేసిన, పుట్టపల్లి మహిళలు, యువతీ యువకులు, గ్రామ పెద్దలు. ఈ సందర్భంగా భక్తులచే, హోమా కార్యక్రమాలు, పూజా కార్యక్రమం, హోమం ,వాస్తు హోమం, పూజారి రావిరాల పరమేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో పుట్టపల్లి గ్రామ దంపతులతో పూజలో కూర్చోవడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు, రాజోలి సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణ, ఇస్రంపల్లి సర్పంచ్ శివరాజ్, మరియు పుట్టపల్లి గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, భజన భక్తులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు క్యాంప్ కార్యాలయంలోకి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### - ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి తెచ్చేలా చర్యలు



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి నేడు ఉదయం మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అడుగు పెట్టనున్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 వరకు జరిగే లక్ష్మీ పూజ, గణపతి హోమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని, క్యాంప్ కార్యాలయంలోకి అడుగు పెట్టనున్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పెద్దగా ప్రజలకు అందుబాటులోకి రాలేదని విమర్శలు ఉన్నాయి. అడపాదడపా చెక్కుల పంపిణీ, పంద్రాగస్టు, 26 జనవరి లాంటి కార్యక్రమాలకే పరిమితం కావడంతో ప్రజలు తమ సమస్యల కోసం గతంలో ఎమ్మెల్యే నివాసానికే వెళ్లేవారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో...ప్రజా దర్బార్ లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా మఖ్తల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంను ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి... ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమయ్యే విధంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చర్యలు తీసుకుంటున్నారు. క్యాంప్ కార్యాలయం సైతం బస్టాండ్ కు ఆనుకుని ఉండటంతో ప్రజలకు మరింత వెసులుబాటు ఉంటుందని, నిత్యం ప్రజలతో మమేకమై... వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తమ్మీద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు సరికొత్త శోభ వచ్చినట్లయిందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బెల్టు షాపులు పూర్తిగా నిర్మూలించాలి

### - జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి



**పాలమూరు మేజర్‌న్యూస్:** బడుగు జీవులకు,యువతీ యువకులకు తీవ్ర నష్టం చేకూర్చే బెల్టు షాపులను పూర్తిస్థాయిలో నిర్మించాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి ఆధ్వర్యంలో శనివారం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్కు వినతిపత్రం ఇచ్చారు. బెల్ట్ షాపుల వల్ల రాష్ట్రంలో వయస్సుతో సంబంధం లేకుండా మైనర్ బాల బాలికలు సైతం మద్యానికి బానిసలవు తు న్నారని ఆందోళన వ్యకం చేశారు.తెలంగాణ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క బెల్టు షాపు లేకుండా నిర్మూలించాలని ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశాలు జారీ చేయడానికి మేము స్వాగతిస్తున్నామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అసంగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్న, బ్యాగరి అరేందర్, కోశాధికారి వాల్తాటి ఆంజనేయులు,జిల్లా అధికార ప్రతినిధి,గుడ్ల రవికుమార్ యూత్ అధ్యక్షుడు పత్తి మహేందర్ ఉన్నారు.

## దాడి ఘటనపై కేసు నమోదు

**మానవపాడు మేజర్ న్యూస్ :** ఆర్డీఎస్ ఏఈఈ వరుణ్ కుమార్ పై దాడికి పాల్పడిన ఘటన బాధ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాము శనివారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం విధి నిర్వహణలో భాగంగా ఈనెల 15వ తేదీన ఏఈఈ వరుణ్ కుమార్ మానవపాడు గ్రామ శివారులోని ఆర్డీఎస్ కాలువలో నీటి పారుదలను పరిశీలిస్తుండగా.. అటువైపు ఉన్న కొంతమంది రైతులు అక్రమంగా మోటార్లు వేసుకొని తమ పొలాలకు నీటిని కట్టుకుంటుండగా, ఇలా ఎందుకు చేస్తున్నారని వరుణ్ కుమార్ ప్రశ్నించాడు.ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న మానవపాడు కు చెందిన కొంతమంది రైతులు వరుణ్ కుమార్ ను నానా దుర్భాషలాడుతూ,దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో గాయపడ్డ వరుణ్ కుమార్ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం మానవపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## హత్య గావించబడ్డ దళిత గోవిందు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కలెక్టర్‌కు కెవిపిఎస్ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** గండీడు మండలం మన్సూర్ పల్లి గ్రామంలో అక్టోబర్ 25న హత్యగావించబడ్డ దళిత గోవిందు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదు కోవాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశ కల్పించాలని కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ ) ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ రవి నాయక్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కురుమయ్య మాట్లాడుతూ ఘటన జరిగి 50 రోజులు గడిచిన ఆ కుటుంబానికి ఎలాంటి సహాయం అందలేదని తెలిపారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం రాకపోవడానికి ప్రధాన కారణం, సోషల్ వెల్ఫేర్, సి సెక్షన్ అధికారులే అన్నారు. హత్యలకు గురైన చాలామంది బాధితులకు ఆర్థిక సహాయం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. హత్య కేసులో ఎఫ్ఐఆర్ మెడికల్ రిపోర్ట్ ఇస్తే 50 శాతం ఆర్థిక సహాయము ఇవ్వాల్సి ఉన్నా అమలుకు నోచుకోవడం లేదన్నారు.బాధితులకు ఆర్థిక సహాయం రాకపోవడం అన్యాయం అన్నారు. ఆర్థిక సహాయానికి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అడగడం దుర్మార్గం అన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టాల నిబంధనల గురించి సంబంధిత అధికారులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాధ్యత కుటుంబానికి న్యాయం చేయకుంటే ఆందోళన చేస్తామన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మొగులయ్య, భరత్ ఉన్నారు.

# ఆచరణకు నోచుకోని వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ !

### - ఎలక్షన్స్ ముందు తూతూ మంత్రంగా ప్రారంభం




**ఐజ మేజర్ న్యూస్ :** పనులు అసంపూర్తి గా ఉన్నా మార్కెట్ ను ప్రారంభించి చేతులు దులుపుకున్న అధికారులు పెద్ద వాగు పైన చూపిస్తున్న బ్రిడ్జి పూర్తయిన వెంటనే అంబేద్కర్ విగ్రహమును రోడ్డుకు మధ్యలో తీసుకువచ్చి ఎత్తులో ఉంచాలని పట్టణ ప్రజల అభిప్రాయం నూతనంగా పెద్దవాగు బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్న సందర్భంగా గత సుమారు ఆరు నెలల నుండి సరైన రోడ్డు లేక దుమ్ముతూలితో మాంసము తీసుకెళుతున్న విక్రయిదారులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని అధికారులు ఐజ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించబడిన వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను ఎలక్షన్ ప్రచారంలో భాగంగా గత ప్రభుత్వ అధికారులు ఎలక్షన్లు





వస్తున్న సందర్భంగా నిర్మాణం పూర్తి కాకుండానే అసంపూర్తిగా ఉన్న సందర్భంలోనే ప్రచారంలో భాగంగా మార్కెట్ ను ప్రారంభిస్తే ఓట్లు దండుకోవచ్చని కారణంతో తూతూ మంత్రంగా అధికారులు పిలిపించి ప్రారంభించారు. ప్రారంభించిన తదుపరి ఒక్క అధికారి సైతం ఇక్కడ వరకు చూడలేదు వచ్చిన మున్సిపల్ అధికారులు ఇటునుంటే 33 సార్లు తిరుగుతారు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు. ఒక సైడు పెద్దవాగు మరొక సైడు మురికి కాలువ మధ్యలో మార్కెట్‌కి సంబంధించిన నాన్ వెజ్ షాపులు ఉన్నవి ప్రస్తుతం వాటిపైన పెద్ద వాగు నుండి వచ్చిన దోమలు మురికి కాలం నుంచి వచ్చిన పురుగులు క్రిములు వాలుతున్న వాటిని విక్రయదారులు అలాగే విగ్రహిస్తున్నడం అధికారులు చూస్తూ మిన్నకుండడం పరిపాటయింది. అధికారులు స్పందించి ప్రజలను అనారోగ్యం పాలు కాకుండా కాపాడాలని ఎన్నోసార్లు సామాజిక కార్యకర్తల విన్నవించుకున్న అధికారులు పెడ చెవిన పెట్టారు, పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం మరియు విశేష ఆదరణ పొందిన ప్రాంతంగా ఈ ప్రాంతం ఉన్నది అట్టి ప్రాంతంలో దయచేసి అధికారులు చొరవ తీసుకొని మార్కెట్ను త్వరగా ప్రారంభించి బయట ఉన్న మాంసపు దుకాణాలను లోపలికి తరలించి రోడ్డు విస్తరణలు పూర్తిచేసి అలాగే అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఎత్తుకు లేపుతూ రోడ్డుకు మధ్యలో పెడితే బాగుంటుందని పలువురు సామాజికవేత్తలు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా అధికారులు ఇట్టి సమస్య పై దృష్టి సారిస్తారో లేదో వేచి చూడాలి.

## ఆలయాలను దర్శించుకున్న జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు చెన్నయ్య



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు చెన్నయ్య అమ్మవారి స్వామి వారి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి స్వామివారి ఆలయాల విశిష్టతల గురించి వారికి వివరించారు. ఈ ప్రాంతంలో ఇంత అద్భుతమైన కళా నైపుణ్యం కల కట్టడాలను నిర్మించడం ఈ ప్రాంత ప్రజలు చేసుకునే పుణ్యఫలం అని వారు అన్నారు. చాలా అద్భుతంగా అల్లంపూర్ పుణ్యక్షేత్రంలోని 9 నవబ్రహ్మ ఆలయాలు 1400 సంవత్సరాల క్రితం నిర్మించి కోటి ఒక లింగాలకు నిలయమైన ఈ పుణ్యక్షేత్రం తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారు ఉండటం తెలంగాణ ప్రజలు చేసుకున్న పుణ్యఫలం అని తెలిపారు. ఇంతటి పవిత్రమైన పుణ్యక్షేత్రంలో వేలాది మంది భక్తులు ఈ ప్రాంతానికి తరలివచ్చి దర్శించుకోవడం భక్తులు చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రంగముని, మునిస్వామి, ఎస్బిఐ విశ్రాంతి ఉద్యోగి మద్దిలేటి ,స్వాములు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## 20ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### - ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర్ హుస్సేన్



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర చలో ఢిల్లీకి సంబంధించిన కరపత్రాలను ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర హుస్సేన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వతేదీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రంలోని ఉన్న మాదిగ సోదరులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాసులు మాదిగ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావే శాలలోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని బల్గర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నను నిర్వహించడం జరుగుతుందని ఆయన మాదిగ సోదరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ తాలూకా అధ్యక్షులు రెడ్డి పోగు ప్రేమ్ దాస్, మల్లె పోగు లక్ష్మణ్ ,చిన్న బిచ్చాలు ,నరేష్ ,విష్ణు, వెంకటేష్, జయన్న ,ఏసేపు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం







**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలోని డోకూర్ నందు తపోవన్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా 50 మంది విద్యార్థులు, మరియు ప్రిన్సిపల్‌గా సంధ్య, ఎంఈఓగా అజయ్ నంద, డీఈవోగా సంతోష్, కలెక్టర్‌గా పల్లవి, డిప్యూటీ కలెక్టర్‌గా, వినయ్, వైస్ ప్రిన్సిపాల్‌గా శంకర్, కరస్పాండెంట్‌గా యశ్వంత్, అకౌంటెంట్ గా నవ్యత, అటెండర్‌గా శివానంద్, బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి



**మానవపాడు మేజర్ న్యూస్ :** నర్సరీల యందు బ్యాగ్ ఫిల్లింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ రమణరావు.శనివారం మండల పరిధిలో అమరవాయి, కలుకుంట్ల గ్రామాల్లో నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి నర్సరీలలో జీవామృతం తయారీకి కావలసిన సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే నర్సరీలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు.వీరి వెంట ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన దివాకర్ గౌడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన వీక్షిత్ భారత్ కార్యక్రమానికి హాజరైన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే ను శనివారం బిజెపి యువ నాయకుడు బొల్లం దివాకర్ గౌడ్ నోవటల్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు, ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల గురించి చర్చించడం జరిగిందని, యువత బీజేపీ కి అండగా ఉండాలని సూచించడం జరిగిందని తెలిపారు.

## డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న పొగ పై చర్యలు తీసుకోవాలి

### - మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని హరిహర టౌన్ షిఫ్ వెనకాల్లో గల డంపింగ్ యార్డ్ లో చెత్తను తగలబెట్టడంతో వస్తున్న పొగ వల్ల చుట్టుపక్కల కాలనీల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలువురు నాయకులతో కలిసి డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు, అనంతరం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పొగ వల్ల పిల్లలకు, పెద్దలకు పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు, ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు, పొగ వల్ల ప్రజల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, నివారించేందుకు చర్యలు చేపట్టాలని ఆనంద్ కుమార్ కోరారు, లేనియెడల కాలనీవాసులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు, ఆయన వెంట మాజీ సర్పంచు సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు ఎజాస్, బాలు నాయక్, చంద్రకాంత్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, జిల్లెల్ల రాములు, మక్బూల్, పడకంటి వెంకటేష్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

### - లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే
### - బిజెపి రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బంగారు శృతి



**నాగర్‌కర్నూలు, మేజర్ న్యూస్:** ఈనెల,16 నుండి జనవరి, 26 వరకు నాగర్ కర్నూలు జిల్లాలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే కోరారు.శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రాంగణంలో బిజెపి రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బంగారు శృతితో కలిసి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అందించేందుకు గాను భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు 16న సాయంత్రం 4.00 గంటలకు ఢిల్లీ నుండి వర్చువల్ ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇందులో భాగంగా నాగర్ కర్నూలు జిల్లాలో నేడు ప్రారంభం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం తరపున బండారు శృతి నాగర్ కర్నూల్ జిల్లాకు నియమించినట్లు తెలిపారు. ఈ యాత్ర కొరకు జిల్లాకు 6 ఐ.ఈ.సి. (ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్ ) వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కో వాహనం ద్వారా రోజుకు రెండు నుండి మూడు గ్రామాలు లేదా మున్సిపాలిటీ వార్డుల వారీగా పర్యటించి కేంద్ర ప్రభుత్వ 17 రకాల పథకాలను ప్రచారం చేయడం జరుగుతుంది. అర్హత ఉండి ఈ పథకాలను ఇప్పటివరకూ పొందని లబ్ధిదారులను గుర్తించి వారికి పథకాలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇందుకోసం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక నోడల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మారుమూల గ్రామాల తో పాటు మున్సిపాలిటీ పరిధిలో సైతం లబ్ధిదారులను గుర్తించటం, లబ్ది చేకూర్చడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం గా తెలియజేశారు. గ్రామాల్లో సందర్శించి ప్రధాని ఇచ్చిన రికార్డింగ్ వీడియో ను ప్రదర్శించటం, కేంద్ర పథకాలను పొందిన లబ్ధిదారులతో మాట్లాడించటం, అర్హులను గుర్తించటం వారికి అవగాహన కల్పించటం జరుగుతుంది. ప్రజలను భాగస్వాములను చేస్తూ పాఠశాలల్లో సైతం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం వంటివి ఇందులో భాగంగా పేర్కొన్నారు. రైతుల పొలాల్లో భూసారం, సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన , పారిశుధ్యం, వైద్య సలహాలు, మొక్కలు నాటడం ఇందులో భాగంగా ఉంటాయని తెలిపారు. 461 గ్రామ పంచాయతీల తో పాటు నాలుగు మున్సిపాలిటీల మున్సిపల్ వార్డులలో సైతం ఈ యాత్ర నిర్వహించటం జరుగుతుందని ఇందుకు రూట్ మ్యాప్ తయారు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని సంబధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా బండారు శృతి మాట్లాడుతూ.... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయి 2947 నాటికి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్నందున అప్పటి వరకు అభివృద్ధి చెందిన దేశం గా ప్రకటించుకునే విధంగా ప్రతి ఒక్కరూ అన్ని అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వాటిని ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్ళడానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ యాతను నాగర్ కర్నూలు జిల్లాలో విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు కార్యక్రమం విజయవంతం అయ్యేవిదంగా కృషి చేయాలని సూచించారు.ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ వాహనాన్ని పరిశీలించారు.ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి వివక్షకు తావులేకుండా సబ్కాసాత్ సబ్కావికాస్ నినాదంతో 2047 లోపు భారత్ను బాగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో ప్రధాని విశేష కృషి చేస్తున్నారని ఆమె అన్నారు.అంతకుముందు వికసిద్భారత్ సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేయించారు.ప్రచార పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీల బలోపేతం కోసం కృషి చేస్తా

### - అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గాంగ్వర్
### - అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికిన సిబ్బంది



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను బలోపేతం చేసి జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గాంగ్వర్ అన్నారు. వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గా నియమితులైన సంచిత్ గాంగ్వార్ ( 2021ఐఎఎస్ బ్యాచ్ ) శనివారం ఐ.డి. ఒ.సి లోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు లోకల్ బాడీస్ బాధ్యతలను సి.టి.సి పై సంతకం చేసి నూతన అదనపు కలెక్టర్ గాంగ్వర్ కు బాధ్యతలు అప్పగించారు. అంతకు ముందు జిల్లాకు అదనపు కలెక్టర్ గా నియమితులైన సంచిత్ గాంగ్వర్ కు కలెక్టరేట్ ఎ. ఓ. భాను ప్రకాశ్ , డీ.ఆర్.డీ.ఏ, పీ. డీ. నర్సింహులు ఇతర అధికారులు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని మున్సిపాలిటీలు, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు .మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పూల మొక్కలు అందించి స్వాగతం చేసిన వారిలో ఉన్నారు.

## జూపల్లి అరుణ్‌కి శాలువతో సన్మానం

**వనపర్తి మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దడగడ గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ నీ బెక్కెం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యువకులు గ్రామంలో ఉన్న సమస్యలపై జూపల్లి అరుణ్ తో చర్చించడం జరిగింది దానికి అరుణ్ మరియు మండల నాయకులు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా జూపల్లి కృష్ణారావు గెలుపొందడంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా తమ పాత్ర కూడా ఉండడం ఎంతో సంతోషనీయమని యూవకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాషా, మందడి శివ, నూకల మహేష్ , వంశీ ,అనుకలి మహేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.



## లింగాలకు చేరుకున్న వికసత్ భారత్ సంకల్పయాత్ర



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసత్ భారత్ సంకల్పయాత్ర శనివారం రాత్రి లింగాలకు చేరుకుంది. ప్రత్యేక వాహనంలో ఎల్ఈడి స్క్రీన్ పైన ప్రదర్శించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని చూడడానికి ప్రజలు ఆసక్తి కనపరిచారు. ఈ కార్యక్రమాన్ని ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మోహన్ ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోడీ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. భారతదేశాన్ని 2047 సంవత్సరానికి అభివృద్ధి చెందిన స్వాలాంభవన చెందిన దేశంగా తయారు చేస్తాము. వలసవాద జాడాలను లేకుండా చేస్తాము. మన వారసత్వాన్ని పండుగలా జరుపుకుంటాము. ఏకత్వాన్ని బలపరుస్తాము అదేవిధంగా భారతదేశాన్ని కాపాడే వారిని గౌరవిస్తాము. భారత పౌరులుగా మా విధులను బాధ్యతో నిర్వర్తిస్తామని ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మోహన్, నవీన్, అమరేందర్ రెడ్డి, మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 52వ విజయ్ దివస్ నిర్వహణ



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్సిసి ఆధ్వర్యంలో 52 వ విజయ్ దివాన్ ను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ,అప్పటి పాకిస్తాన్ ఈస్ట్ మరియు వెస్ట్ పాకిస్తాన్చాలని నేటి బంగ్లాదేశ్ ను అప్పటి ఈస్ట్ పాకిస్తాన్ గా పిలుచుకుంటున్నామని చెప్పారు. సైనికుల యొక్క త్యాగాలను స్మరించుకుని దేశభక్తిని ప్రదర్శించాలని సూచించారు . కార్యక్రమంలో ఎన్సిసి ఏఎన్ఓ లెఫ్టినెంట్ రాజేశ్వరి ,వైస్ ప్రిన్సిపల్ అమీన ముంతాజ్, సూరయ్య, రవళి, లక్ష్మీనరసింహ పాల్గొన్నారు.

## పియు హాకీ పురుషుల జట్టు ఎంపిక



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటి , ఆలిండియా టోర్నమెంట్ కు పాలమూరు యూనివర్సిటి హాకి పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు పిడి డా వై. శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను తమిళనాడు లోని భారతీదాసన్ మునివర్సిటిలో నిర్వహిస్తున్న సౌతోనే ఇంటర్ యూనివర్సిటి టోర్నమెంట్ పాల్గొంటారని తెలిపారు.క్రీడలు డిసెంబర్ 24నుడి 30వరకు నిర్వహిస్తారు. ఎంపిక ప్రక్రియలో పిడి సురెందర్ రెడ్డి, కుమార్ మరియు శ్రీనివాసు, ఇతర పిడిలు పాల్గొన్నారు.

## తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస :** చెల్లించని యెడల వి ఎల్ అర్ వర్తించదు కాబట్టి అందరూ ప్రతి గ్రామంలో స్వయం సహాయక సంఘం లోకి నిరుపేదలని చేర్చాలని మరియు దివ్యాంగులను దివ్యాంగుల సంఘాలుగా తయారు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సీసీలు నిరంజన్ ,సుజాత, సుక్కునయ్య ,వివోఏలు రాజు నాయక్ ,సుధా, కాజాజి. గిరిజ .అరుంధతి . ఉమా. ఫర్హాద్ బేగం ,రజిత, రేణుక ,నాగలక్ష్మి,విజయ,బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భవన్ “ గా మారనున్నా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

### - నూతన హంగులతో ముస్తాబైన భవన్. - నేడు ఎమ్మెల్యే మేఘారెడ్డి చే ప్రజా భవన్ ప్రారంభం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ గా రూపు దిద్దుకుంటుంది. దానికి తగిన్నట్లే అన్ని ఏర్పాట్లు వేగ వంతంగా నడుస్తున్నాయి. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారుల, ప్రజా ప్రతినిధుల, నాయకుల సమక్షంలో ఆభవన్ ను ఆదివారం ప్రారంభిస్తారు. అందు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్య క్షులు చీర్ల చందర్ లు దగ్గర ఉండి పనులు పర్యవేక్షిస్తున్నారు. గతంలో క్యాంప్ కార్యాలయంలో నివాసం ఉన్న మంత్రి నిరంజన్ రెడ్డి ఓటమి చెందడంతో క్యాంప్ కార్యాలయం ఖాళీ చేశారు. నిరంజన్ రెడ్డి హయాంలో తాను స్వంతంగా ఖర్చు చేసి ఏర్పాటు చేసిన రేకుల షెడ్ ను కూల్చి రేకులను, మొక్కల పెంచిన తొటీల, మరికొ న్నీటిని తీసుక వెళ్లారు. దీంతో క్యాంప్ కార్యాలయం కలహీనంగా మారింది.ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశంతో మళ్ళీ ఆభవన్ నూతనంగా రూపుదిద్దుకనే ఏర్పాట్లు జరుగుతున్నాయి. మున్సిపల్ సిబ్బంది తో పనులను పూర్తి చేయించి ప్రారంభోత్సవానికి ముస్తాబు చేస్తున్నారు.ఆభవన్ లో విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరించి , ప్యాన్లు ,ఫర్నిచర్ తదితర వాటిని ఏర్పాటు చేస్తున్నారు. అంతే కాకుండా ఆభవన్ ప్రహారిలో అత్యధికంగా శ్వా స కోస వ్యాద్ధి వృద్ధి చెందే చెట్లు పెంచారు. ప్రజా భవన్ కు వచ్చే ప్రజల ఆరోగ్యానికి హానికలిగించ కుండా ఉండేందుకు ఆచెట్లను తొలగిస్తున్నారు. నియోజక వర్గ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో ఉండేందుకు గత ప్రభుత్వం అన్ని హంగులతో కూడిన భవనం నిర్మించింది.దానికి గత బీఆర్ ఎస్ పాలనలో ఆ భవన్ కు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అని నామకణం చేసింది. ఎమ్మెల్యే అక్కడే నివాసం ఉండి స్థానిక ప్రజా సమస్యల తెలుసుకుని పరిష్కారం చేయాల్సి ఉంది.అయితే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చింది . వనపర్తి సెగ్మెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి గెలుపొందారు. దీంతో గతంలో మంత్రి గా ఉన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఖాళీ చేశారు. మళ్ళీ ఎమ్మెల్యే మేఘారెడ్డి భవన్ కు కొన్ని హంగులు అద్ది దానికి ప్రజా భవన్ గా పేరు మార్చి ప్రారంభిస్తారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, లక్కాకుల సతీష్ కుమార్ లు తెలిపారు. ప్రజాభవన్ ప్రారంభం తర్వాత ఎమ్మెల్యే మేఘారెడ్డి అక్కడే ఉండి ప్రజా సేవలో నిమగ్నం కానున్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యాసించాలి

### - పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి - జిల్లా విద్యాశాఖ అధికారి సిరాజుద్దీన్





**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లలోని కొండేర్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి.కొండేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లి దండ్రుల సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని తల్లి దండ్రులకు సూచించారు. పిల్లలను ఎవరు కూడా పనిలో పెట్టుకోరాదన్నారు.10వ తరగతి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఇంటి దగ్గర పిల్లలు చదువేటట్లు తల్లి దండ్రులు భాధ్యత వహించాలన్నారు.పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. బాగా చదివి ఉన్నత స్థానంలో వుండాలని సూచించారు .ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశాన్ని శ్రద్ధగా వినాలని అన్నారు.ప్రత్యేక తరగతులకు అందరూ విద్యార్థులు హాజరు కావాలన్నారు . అనంతరం పాటశాలలో రాగి జావ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఉన్నతి కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. పాఠ్య ప్రణాళికలు, టీచర్ డైరీలను, ఉన్నతి బేసలైన్ టెస్ట్లను పరిశీలించరు. ఉపాధ్యాయులు ఖచ్చితంగా పాఠ్య ప్రణాళికల ఆధారంగా బోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులు నిర్వహించే కార్య క్రమాలను డైరీలో పొందుపరచు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఇ.రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమీర్ పాష సర్వశిక్షా అభియాన్ హంపయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగం

### - ప్రధానోపాధ్యాయులు మల్లేష్,నర్వ ప్రాథమిక పాఠశాల






**నర్వ మేజర్ న్యూస్:** శనివారం నాడు ప్రాథమిక పాఠశాల, నర్వ యందు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల చైర్మన్,వైస్ చైర్మన్,సభ్యులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు హాజరు కావటం జరిగింది.తొలిమెట్టు లో భాగంగా నిర్వహిస్తున్న బోధనాభ్యాసన లో విద్యార్థుల యొక్క ప్రగతిని తల్లిదండ్రులు వివరించటం జరిగింది. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన వర్క్ షీట్స్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న అంశాలను ఇంటి దగ్గర సాధన చేసేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు.విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు అయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు.పాఠశాలలో నిర్వహించే ప్రతి సమావేశానికి తల్లిదండ్రులు తప్పకుండా హాజరు అయి విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధికి తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలన్నారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లల కోసం,వారి భవిష్యత్తు కోసం బాధ్యతగా నెలలో కనీసం ఒకరోజు సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేష్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆర్.అయ్యన్న, వైస్ చైర్మన్ యం.రాధ, ఉపాధ్యాయులు రాజేష్, హరిశంకర్, తల్లిదండ్రులు పెద్దింటి విష్ణువర్ధన్, ఖాజాపటేల్, నర్సిములు, వెంకటన్న, నజీర్, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## టాపర్‌ని అభినందించిన జిల్లా కలెక్టర్

### - విద్యార్థికి రూ.30 వేల నగదు వితరణ



**మానవపాడు మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలోని మానవపాడు మండల కేంద్రానికి చెందిన రజియా బైపిసి గ్రూప్ లో విద్యను అభ్యసించి ఇంటర్ లో 989 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచింది.ఈ సందర్భంగా రజియా ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సంగాల అయ్యపు రెడ్డి అభినందించారు.ఉన్నత విద్య నిమిత్తం హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో అనస్తీషియా విభాగంలో మెడికల్ సీటును సాధించింది.ఈ మేరకు శనివారం కలెక్టర్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ తరుపున రూ.30 వేల నగదును జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి చేతుల మీదుగా రజియాకు అందజేశారు.రజియా తండ్రి భాషా ఆటోడ్రైవర్ గా పని చేస్తూ కుటుంబ పోషణ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఆర్థిక ఇబ్బందులు వల్ల విద్యకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ సలహా మేరకు ఈ నగదును రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఇచ్చినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రమేష్ పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ అధికారులు



**పాలమూరు మేజర్‌న్యూస్:** లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ను మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ ఇతర ఉద్యోగులతో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మున్సిపల్ ఇంజనీర్ బసవరాజ్, మున్సిపల్ మేనేజర్ వెంకటేశ్వర రావు, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ నరసింహ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ముజీబుద్దిన్ ,అకౌంట్ ఆఫీసర్ తిరుమలేష్ ,మెప్మా డిఎంసి శివకుమార్ ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామానికి చెందిన కోనేరు పోషణ(65)సం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ సత్య శిలా రెడ్డి తో విషయం చెప్పాగా, అట్టి విషయాన్ని అతను ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డితో విషయం చెప్పగా,ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుని కుటుంబానికి 5000 ఆర్థిక సహాయాన్ని పంపించారని. గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి,అనంతరం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాగం ప్రతాప్ రెడ్డి,సుల్తాన్ అలి, సుభాహన్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి - జిల్లా విద్యాధికారి నరహరి



దావాజీ పల్లి పాఠశాలలో విద్యార్థుల విద్యాసామర్థ్యాలు తెలుసుకుంటున్న డీఈవో నరహరి

**పానగల్ (మేజర్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలపై వారి తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా విద్యాధికారి నరహరి సూచించారు. మండల పరిధిలోని దావాజిపల్లి, తెల్ల రాళ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. దావాజీ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన ప్రార్థన కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు, తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా తరగతుల వారీగా విద్యార్థుల విద్యాసామర్థ్యాలను ఆయన పరిశీలించారు, పాఠశాల విద్యార్థులు ధారాళంగా చదవటంతో వారిని డీఈఓ నరహరి అభినందించారు, అనంతరం మండలంలోని తెల్లరాళ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు, విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపుతున్నారా లేదా అనేదానిపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## రైతులకు యాసంగి సాగుపై అవగాహన సదస్సు








**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో సర్పంచ్ రమేష్ అధ్యక్షతన శనివారం నాడు యాసంగి పంటల సాగు యాజమాన్యం తెగుళ్ల నివారణ అనే అంశంపై కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ గోకారే సీనియర్ సైంటిస్ట్ రాజేందర్ రెడ్డి ఏవో అనిల్ కుమార్ ఎఇఓ పేరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంచుకోవాలని వారు అన్నారు. యాసంగి సాగుకు ఆరుతడి పంటలు బోర్ల కింద, బావుల కింద సాగు చేయాలి అని అన్నారు. ఈ సీజన్లో కాలువల నీళ్లు వచ్చేదానికి అవకాశం తక్కువగా ఉందన్నారు. మినుములు,పెసర, నువ్వులు, ఆముదాలకు భవిష్యత్తులో ఎక్కువ డిమాండ్ ఉంది అన్నారు.వరి పంటలు నారు పోసే పద్ధతి నుంచి కూతకొచ్చేంత వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు తెగులపై సూచన చేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి,చీర్కపల్లి రైతుబంధు సమితి అధ్యక్షులు అర్జున్ రావు, రాములు, ఎంపీటీసీ శాంతయ్య, మాజీ ఎంపిటిసి రాజురెడ్డి, మాజీ సర్పంచ్ పాశం సింగోటి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిని జిల్లాగా ఏర్పాటు చేయాలి - గన్నోజు బాబిదేవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తిని జిల్లాగా ఏర్పాటు చేయాలని కల్వకుర్తి పట్టణానికి చెందిన యువనాయకుడు గన్నోజు బాబిదేవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ సందర్భంగా బాబీ దేవ్ మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాను విభజించాల్సి వస్తే కల్వకుర్తిని జిల్లాగా ఏర్పాటు చేయాలని, 2015లో ఉమ్మడి పాలమూరు జిల్లా కలెక్టర్ టికే శ్రీదేవి తెలంగాణ ప్రభుత్వానికి ఒక నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు, హైదరాబాద్ కు కూత పెట్టు దూరంలో ఉన్న కల్వకుర్తి ని జిల్లాగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని బాబీ దేవ్ తెలిపారు, మూడు నేషనల్ హైవేలు ఉన్నా కల్వకుర్తి ప్రాంతానికి మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్ కానీ రాకపోవడానికి ప్రధాన కారణం జిల్లా కాకపోవడంమే అని ఆయన పేర్కొన్నారు, ఇప్పటికైనా ఈ ప్రాంత వాసి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని కల్వకుర్తిని జిల్లాగా ఏర్పాటు చేయాలని బాబిదేవ్ కోరారు.

## జిల్లా గీత కార్మికుల గౌడ సంఘం కార్యదర్శిగా గట్టు రాములు గౌడ్ నియామకం



**నర్వా మేజర్ న్యూస్ :** నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామానికి చెందిన గట్టు రాములు గౌడ్ నీ నారాయణపేట జిల్లా గీతా కార్మికుల గౌడ సంఘం కార్యదర్శిగా నియమించడం జరిగింది.శుక్రవారం రోజు హైదరాబాదులోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి మరియు గీత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసినేని నాగరాజ్ గౌడ్ ఇట్టి నియామక పత్రాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టీపీసీసీ ఎలక్షన్ క్యాంపైన్ కన్వీనర్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, నడిపి కురుమూర్తి గౌడ్, సుదర్శన్ గౌడ్, పూజారి కురుమూర్తి గౌడ్, డబ్బులు ఆంజనేయులు, గట్టు ఆంజనేయులు, శ్రీశైలం రాములు గౌడ్, మూర్తి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాములు గౌడ్, నర్వ మండల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోతున్నాం

### - సర్కార్ ఆదుకోవాలని ఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ



**లింగాల,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో తాము ఉపాధి కోల్పోయామని, సర్కారే వెంటనే ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన లింగాలలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 30 ఆటోలతో డ్రైవర్లు నిరసన చేపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు పలువురు మాట్లాడుతూ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోలో మహిళలెవరూ ప్రయాణించడం లేదని, దీనివల్ల తాము ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం మహిళలకు ఉండడంవల్ల మహిళలతోపాటు కుటుంబ సభ్యులు ఎక్కువగా బస్సులను ఆశ్రయిస్తుండడంతో తాము నష్టాల పాలు అవుతున్నామని వేదన వ్యక్తం చేశారు. ఆటోలో ప్రయాణించకపోవడం వల్ల అప్పులు చేసి ఆటోలు కొన్నామని, ఆటో నడిస్తే తప్ప కుటుంబ పోషణ లేదన్నారు. ప్రభుత్వ విధానం వల్ల ఉపాధి కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడ్డాయని వాపోయారు. నెలవారీ ఫైనాన్స్ కట్టలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. ప్రభుత్వం తమను గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ తరఫున పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆటో యూనియన్ సభ్యులు శరబందు, నాగరాజు, శివ, వెంకటయ్య, ప్రవీణ్, శలి పైల్వాన్, శేకర్, హన్మంతు, మల్లేష్, ఉన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకున్న జిల్లా జడ్జి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామిని శనివారం జిల్లా జడ్జి పాపిరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి చేరుకొని కొండపై గల ముఖ ద్వారం వద్దకు రాగానే ఆలయ మర్యాద లో భాగంగా జిల్లా జడ్జి దంపతులకు ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలు నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా స్వామివారి ప్రధాన ఆ లయంలో శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు జిల్లా జడ్జి పాపిరెడ్డి దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. అక్కడి నుంచి నేరుగా ఉద్దాల మండపానికి చేరుకొని స్వామివారి పాదుకలను తాకి పునీతులయ్యారు. మీరు వెంట ఎస్సై ఆర్ శేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు రోజులపాటు మిషన్ భగీరథ నీళ్లు బంద్

**మహమ్మదాబాద్ మెజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వచ్చే నాలుగు రోజులపాటు మిషన్ భగీరథ తాగు నీళ్లు బంద్ చేయనున్నట్లు ఏ ఈ అనిల్ కుమార్ తెలిపారు. పరిగి నుండి మహమ్మదాబాద్ మండలానికి సరఫరా అయ్యే పైప్ లైన్ ఉన్నచోట హైవే రోడ్డు పనులు చేస్తున్నందున నంచర్ల గేటు కల్వర్టు బ్రిడ్జి నిర్మిస్తున్న స్థలంలో మిషన్ భగీరథ పైప్ లైన్ ను అడ్డు తగిలింది దీంతో పైప్ లైన్ తొలగించి మరోవైపు ఏర్పాటు చేసేందుకు నాలుగు రోజుల సమయం పడుతున్నది. అందుకు వచ్చే నాలుగు రోజుల్లో త్రాగునీరు సరఫరా చేయడం కష్టమవుతుందని తెలిపారు. గాదిర్యాల్ .నంచర్ల మిన హా అన్ని గ్రామాలకు త్రాగునీరు సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. కావున ఆయా గ్రామాలలో అధికారులు త్రాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు.

## భూములకు సంబంధించిన సమస్యలపై దృష్టి పెట్టాలి

### - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్:** ధరణి, రెవెన్యూ , ఇనాం భూములకు సంబంధించిన సమస్యలపై దృష్టి పెట్టి పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ వల్లూరుక్రాంతి తహసిల్దార్లకు ఆదేశించారు. శనివారము ఐడిఓసి కాన్ఫరెన్సు హాలు నందు అన్ని మండలాల తహసిల్దర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ దరణి, రెవెన్యూ ఇనాము భూములకు సంబంధించి పెండింగ్ ఉన్న సమస్యలపై అదనపు సిబంధిని ఏర్పాటు చేసి ప్రణాళిక ప్రకారం ఒక్కొక్క దరకాస్తు పై ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి పూర్తి చేయాలనీ అన్నారు. డెత్ కేసులకు సంబంధించి (లీగల్ ఏర్ ) కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం తప్పక ఉండాలన్నారు. భారత్ మాల క్రింద నష్టపోయిన రైతుల పరిహారం గురించి మాట్లాడారు. భారత్ మాల రహదారి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా భూములకు సంబంధించిన పెండింగ్ ఉన్న వాటిని వారంలోపు పూర్తి చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని మండలాల వారిగాసంబందిత తహసిల్దర్లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే నెంబర్ల ప్రకారం వెరిఫై చేసి త్వరలో పూర్తి చేయాలనీ తహసిల్దార్లకు ఆదేశించారు. ఫార్మ్ 6,7,8 లకు సంబంధించి బిఎల్ఓలతో సమావేశము ఏర్పాటు చేసి ఏఇఆర్ఓ లాగిన్‌లో పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలన్నారు. డ్రాఫ్ట్ రోల్ కు ముందే ఫార్మ్స్ అన్నియు పూర్తి చేయాలనీ తహసిల్దార్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్, అన్ని మండలాల తాసిల్దారులు, సెక్షన్ సుపరింటెన్డేంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

### - పెద్దగూడెం గ్రామంలో వికసత్ భారత్ యాత్రను ప్రారంభించిన జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ సంకల్ప యాత్రను వనపర్తి జిల్లాలో విజయవంతం చేయాలనీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి మండలంలోని పెద్ద గూడెం గ్రామంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ నేషనల్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ సంచాలకులు రాజీవ్ కుమార్ మిశ్రా, ప్రోగ్రాం నోడల్ అధికారి పి.డి. డి. ఆర్.డి. ఒ నర్సింహులు, గ్రామ సర్పంచ్ కొండన్న తో కలిసి ఐ. ఈ.సి. వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించడం, వాటి పై అవగాహన కల్పించడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశంగా ఉంచేందుకు తమ వంతు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అంతకు ముందు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఢీల్లి నుండి వర్చువల్ ద్వారా జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశంగా మర్చెందకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాకు కేటాయించిన రెండు యాత్ర వాహనాలు రోజుకు రెండు నుండి మూడు గ్రామాలు తిరుగుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, లబ్దిదారుల నుండి వారి మాటల్లో ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ జనవరి 26 నాటికి యాత్ర ముగుస్తుంది. అనంతరం రైతులకు డ్రోన్ ద్వారా మందుల పిచికారి చేసే డ్రోన్ ప్రదర్శనను ప్రదర్శించారు. పి.డి.డి.ఆర్‌డి.ఎ నర్సింహులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్, మిషన్ భగీరథ ఈ. ఈ మేఘా రెడ్డి, గ్రామ సర్పంచ్ కొండన్న, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







**నారాయణ పేట మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో అధునాతన ట్రాఫిక్ సిగ్నల్స్ ను శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పి యోగేష్ గౌతమ్ ఐపిఎస్ లు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ట్రాఫిక్ సిగ్నల్స్ స్విచ్ ఆన్ చేసి సిగ్నల్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం నూతన ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు, వాహన దారులు ట్రాఫిక్ సిగ్నల్స్ రూల్స్ పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎప్పుడు రద్దీగా ఉండే సత్యనారాయణ చౌరస్తాలో ప్రజలకు ఏలంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మొదటగా ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు, రోడ్డుపై వాహనాలు ఇష్టమొచ్చిన విధంగా వెళ్లకుండా క్రమశిక్షణతో, ట్రాఫిక్ సిగ్నల్స్ ను అనుసరిస్తూ తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని ఎస్పీ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పోలీసులకు సహకరించాలని లేనియెడల ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి వెంకటేశ్వరరావు, సిఐ లు రవి బాబు, రామ్ లాల్, ఎస్సైలు విజయ్ కుమార్, పర్వతాలు, విజయ్ భాస్కర్, హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.